# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి
- మహేశ్వరంలో ఓట్లు అడిగే హక్కు బీఆర్‌ఎస్‌కే ఉంది
- సరూర్‌నగర్ రోడ్ షోకు తరలివచ్చిన జనం

## ప్రజల ఆశీర్వాదాలే ఎమ్మెల్యేగా గెలిపిస్తాయి

ఆర్కేపురం, నవంబర్ 22 : నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశామని మహేశ్వరం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని హుడా కాంప్లెక్స్, చెరుకు తోట కాలనీ, సరూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం, సరూర్‌నగర్ చౌడీ, సరూర్‌నగర్ గాంధీ బొమ్మ, భగత్‌సింగ్‌నగర్‌లో సబితాఇంద్రారెడ్డి బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించామని చెప్పారు. బస్తీల్లో, కాలనీల్లో ప్రచారం చేస్తుంటే మంచి స్పందన వస్తున్నదన్నారు. బస్తీల్లో నివసించే ప్రజల కోసం ఇంటి ముంగిటే బస్తీ దవాఖానలు ప్రారంభించామన్నారు. తాను మంత్రి అయిన తర్వాత సరూర్‌నగర్ డివిజన్‌లో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, మరోసారి అవకాశం ఇస్తే డివిజన్ రూపురేఖలు పూర్తిగా మారుస్తానని తెలిపారు. నియోజకవర్గం మరో హైటెక్ సిటీగా మారుతోందని, దీంతో స్థానిక యువతకు పెద్ద మొత్తంతో ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనితాదయాకర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్, నియోజకవర్గ యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మహేందర్‌యాదవ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు అంకిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సరూర్‌నగర్ రోడ్ షోకు హాజరైన ప్రజలు, మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి (ఇన్‌సెట్‌లో)



ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువకులు, మహిళలు

## ముషీరాబాద్‌లో బీఆర్‌ఎస్‌లోకి చేరికలు

చిక్కడపల్లి,నవంబర్ 22: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠాగోపాల్ అన్నారు. బుధవారం రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లి కమాన్ బస్తీలో సమావేశం నిర్వహించారు. కమాన్ బస్తీ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావుతో పాటు 80 మంది యువకులు, మహిళలు ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ...రాష్టాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం ఉన్నదన్నారు. సీనియర్ నాయకుడు వెంకట కృష్ణ (బబ్లూ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజస్, మన్నే దామోదర్ రెడ్డి, నాయకులు కిషన్ రావు, ముచ్చకుర్తి ప్రభాకర్, టెంపుల్ జనార్దన్, ఎం.జనార్దన్, ఆర్.వివేక్, జయదేవ్, సి.కిరణ్, నాగభూషణం, నితిన్, టి.వి.రాజు, సత్యనారాయణ, గోపి, తమిళ్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.






ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్

## మీ బిడ్డగా ఆశీర్వదించండి: ఎమ్మెల్యే కృష్ణారావు

మూసాపేట, నవంబర్ 22: నియోజకవర్గ ప్రజలు మీ బిడ్డగా తనను ఆశీర్వదిస్తే... సేవకుడిగా పనిచేస్తానని కూకట్‌పల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం డివిజన్ బీఆర్‌ఎస్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా ఆశీర్వాద ర్యాలీలో ఎమ్మెల్యే కృష్ణారావు పాల్గొన్నారు. ఈ ర్యాలీ మూసాపేట ఇందిరా గాంధీ విగ్రహం నుంచి మొదలై జనతానగర్, యాదవబస్తీ, గూడ్‌షెడ్ రోడ్డు, భరత్‌నగర్, అవంతినగర్, అవంతినగర్‌తోట, బబ్బుగూడ, మోతినగర్ తదితర ప్రాంతాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ... ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఒక్కసారి తమకు అవకాశం కల్పించాలని ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాటలు ప్రజలు నమ్మొద్దని సూచించారు. రాష్ట్రం ఏర్పడిన ఈ పదేండ్లలో హైదరాబాద్ మహానగరాన్ని శాంతిభద్రతలకు నిలయంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నపారి చంద్రశేఖర్, జిల్లా గోపాల్, ఐలయ్య యాదవ్, రాజు, రవిసింగ్, తుకారాం, విష్ణు, రాము, అరుణ్, జైరాజ్ పాల్గొన్నారు.



వెంకటాపురం డివిజన్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం చేస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి


## ప్రతిపక్షాల డిపాజిట్ గల్లంతే

### మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 22: ఈ ఎన్నికల్లో నియోజకవర్గంలో ప్రతిపక్షాలకు డిపాజిట్ కూడా రాదని మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి వెంకటాపురం, మచ్చ బొల్లారం, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి, మౌలాలి డివిజన్‌లలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామన్నారు. పేదల ఆరోగ్యం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసిందని తెలిపారు. బస్తీల్లోని అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు పోషకాహారం అందజేయడంతోపాటు ఇంగ్లిష్ మీడియంలో ప్రీ స్కూల్ విద్యను అందజేస్తున్నామన్నారు. అలాగే గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ దవాఖానలో ప్రసవిస్తే బాలింతలకు రూ.12వేల ఆర్థిక సహాయంతో పాటు రూ.2వేల విలువగల కేసీఆర్ కిట్‌లను ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం అందజేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్ కిశోర్, ముప్పిడి మధుకర్, సయ్యద్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

కాచిగూడ, నవంబర్ 22: రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అంబర్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గోల్నాకలోని నెహ్రూనగర్, అడ్డీఖర్కానా, తదితర ప్రాంతాల్లో కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత కల్పించామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, బిల్డర్ ప్రవీణ్, యాదగిరి, భరత్‌రాజ్ ముదిరాజ్, రామకృష్ణ, రాజన్, రాజు, రాము, అంజయ్యచారి, ప్రభాకర్, లక్ష్మిముదిరాజ్, అబ్దుల్ కబీర్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.



అంబర్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు మద్దతు తెలుపుతున్న నెహ్రూనగర్ బస్తీవాసులు